జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 19 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 4



## ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయాలి

- పదో తరగతి విద్యార్థులందరిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో అనుసంధానం చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**పాల్వంచ ,కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి:** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు,

మిగతా 2 లో...



4 లో..

## వేబ్రిడ్జి తో సింగరేణికి... భారీ నష్టం..?

- ఎక్స్ ప్లోజివ్స్ దిగుమతిలో కూడా తేడాలు
- సింగరేణి కోట్ల రూపాయల నష్టం
- అధికారులు కోల్డ్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యంతో గుసగుసలు

ఇల్లందు ఏరియా కె ఓ సి అధికార యంత్రాంగం నిద్రమత్తు వలన సింగరేణికి భారీ నష్టం వాటిల్లింది. వే బ్రిడ్జిలో తలెత్తిన సాంకేతిక లోపం వలన బొగ్గు ఎగుమతితో పాటు సింగరేణిలో దిగుమతి చేసుకోవలసిన ఎక్స్ ప్లోజివ్స్ ( పేలుడు పదార్థాలు) కూడా భారీ మొత్తంలో తేడాలు వచ్చినట్లు తెలుస్తోంది.దీంతో తక్కువ దిగుమతి చేసుకున్న పేలుడు సామగ్రి కూడా ఎక్కువ సామాగ్రికీ సింగరేణి నగదు చెల్లించినట్లు తెలుస్తుంది.

● టేకులపల్లి, ప్రజాజ్యోతి

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్

- వే బ్రిడ్జి తూకంలో అవకతవకలు కథనంపై స్పందన
- వే బ్రిడ్జి కొంత మేర తేడా రావడం సహజమా..?


ప్రజాజ్యోతి
వే బ్రిడ్జి తూకంలో అవకతవకలు

**టేకులపపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కెఓసి ఈనెల 17వ మంగళవారం వే బ్రిడ్జి తూకంలో అవకతవకలు జరిగాయని కథనం ప్రచురించడం జరిగింది. ఈ కథనంపై ఇల్లందు జిఎం వి. కృష్ణయ్య స్పందించి బుధవారం వే బ్రిడ్జి పై కాటా రాళ్లను ఉంచి వేబ్రిడ్జి ని చేశారు. జిఎం మాట్లాడుతూ అప్పుడప్పుడు వే బ్రిడ్జి లో ఇలాంటి కొంతమేర తేడాలు రావడం సహజమంటున్న సింగరేణి ఉన్నత స్థాయి అధికారి జిఎం మాట్లాడడం సమంజం కాదని కార్మిక వర్గాలు ఆరోపిస్తున్నారు. ఒక సింగరేణి కుటుంబాన్ని నడిపిస్తున్న జనరల్ మేనేజర్ ఈ విధంగా మాట్లాడడం సమంజము కాదు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఐదారు నెలల నుంచి జరుగుతున్న ఈ తంతును అధికారులు తెలియకుండా జరుగుతుందా..? అని కార్మిక వర్గాలు ప్రశ్నిస్తున్నారు. ఒకటి రెండు రోజులు తేడా జరిగింది అంటే సింగరేణి సంస్థకు

మిగతా 4 లో...

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుక
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**చర్ల, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** చర్ల మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుక అత్యంత ఉత్సాహంగా జరిగింది . ఈ కార్యక్రమానికి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ అధ్యక్షత వహించగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం

మిగతా 2 లో...

## నక్సలైట్ల డంప్ స్వాధీనం



**చర్ల, ఫిబ్రవరి 18:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో మంగళవారం నక్సలైట్ ల పై వ్యతిరేక ఆపరేషన్ లో ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ యొక్క 38వ బెటాలియన్ అబుజ్మద్ ప్రాంతంలో విజయాన్ని సాధించింది. ఫార్వర్డ్ సి ఓ బి జట్లూర్ నుండి నిర్వహించిన ఇంటెన్సివ్ ఆపరేషన్ సమయంలో నక్సలైట్లు దాచిపెట్టిన నక్సలైట్ డంప్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నక్సలైట్ డంప్ గురించి సమాచారం అందిన వెంటనే, 38వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ రోషన్ సింగ్ అస్వాల్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో సి ఓ బి జట్లూర్‌కు పశ్చిమాన 3.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైట్–669 ప్రాంతంలో

మిగతా 2 లో...

## నక్సలైట్ల డంప్ స్వాధీనం



(మొదటి పేజీ తరువాయి...)

ఏ డి పీ బి డి ఎస్ బృందాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. ఆపరేషన్ సమయంలో ఏ డి పీ బృందం మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టి శోధన ఆపరేషన్ నిర్వహించి నక్సలైట్ డంప్‌ను కనుగొన్న తర్వాత ఆపరేషన్ కమాండర్ శ్రీ రామ్ కుమార్ మౌర్య, అసిస్టెంట్ కమాండర్/జిడి సూచనల మేరకు, సిఓబి జట్ల్లూర్‌లో మోహరించిన 38వ బెటాలియన్‌కు చెందిన బాంబు డిస్పోజల్ స్క్వాడ్ (బిడిడిఎస్ బృందం) వెంటనే సంఘటనా స్థలానికి పిలిపించారు. బాంబు స్క్వాడ్ డంప్ ను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి శోధన తర్వాత, స్వాధీనం చేసుకున్న డంప్ ను సురక్షితంగా శిబిరానికి తీసుకువచ్చారు. శోధన సమయంలో స్వాధీనం చేసుకున్న మెటీరియల్ హ్యాండ్ గ్రెనేడ్, పవర్ బ్యాంక్, డైరీ, నక్సలైట్ బ్యానర్, నక్సలైట్ ప్రెస్ మెటీరియల్, కామఫ్లాజ్ బ్యాగ్, పురుషులు, మహిళల దుస్తులు, నక్సలైట్ యూనిఫాం, బెడ్‌షీట్, ర్యాంక్ (స్టార్), టార్చ్, ఎయిర్ ఫోన్, ఛాయాచిత్రాలు మందులు వంటి ముఖ్యమైన వస్తువులను నక్సలైట్ డంప్ నుండి స్వాధీనం చేసుకున్నారు. క్లిష్టమైన సున్నితమైన భూభాగాన్ని పరిగణనలోకి తీసుకుని నిబంధనల ప్రకారం కొన్ని ఉపయోగించలేని వస్తువులను అక్కడికక్కడే నాశనం చేశారు. మిగిలిన ముఖ్యమైన వస్తువులను భద్రతా ప్రమాణాలు బి డి డి ఎస్ క్లియరెన్స్ అనుసరించిన తర్వాత సి ఓ బి జట్ల్లూర్‌కు సురక్షితంగా తీసుకువచ్చారు. ఈ మొత్తం ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలకు ఎటువంటి ప్రాణ నష్టం గాయాలు జరగలేదు అని తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకునేలా స్వాధీనం చేసుకున్న డంప్ మెమో తయారు చేసిన తర్వాత స్వాధీనం చేసుకున్న నక్సలైట్ సామాగ్రిని ఓర్చా నారాయణ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లకు అందజేస్తున్నారు అని అధికారులు అన్నారు. అబుజ్మద్ ప్రాంతం యొక్క భద్రత, అభివృద్ధి శాంతిని కాపాడుకోవడానికి భవిష్యత్తులో ఇటువంటి ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్‌లను కొనసాగించాలని 38వ బెటాలియన్ యోచిస్తోంది అని భద్రతా దళాల ఈ చర్య నక్సలైట్లకు పెద్ద దెబ్బ అని మార్చి 31, 2026 నాటికి నక్సల్ రహిత భారతదేశం కోసం బలగాల చర్య ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది అని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## పాతర్లగడ్డ రైసింగ్ స్టార్స్ యూత్ క్రికెట్ టోర్నమెంట్ విజేత - కోటన్న నగర్



**టేకులపల్లి,ఫిబ్రవరి 18,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం పాతర్లగడ్డ గ్రామంలో పాతర్లగడ్డ రైసింగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా కోటన్న నగర్ వర్సెస్ మొక్కంపాడు టీం లు ఫైనల్ లో తలపడగ కోటన్న నగర్ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు, గ్రామలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యతను కలిగిస్తాయని వారుఅన్నారు.ప్రథమ, ద్వితియ,తృతీయ బహు మతులు ఇవ్వడం జరిగింది. ప్రథమ బహుమతి 20000 కోటన్న నగర్ ,ద్వితీయ బహుమతి 10000/ మొక్కంపాడు తృతీయ బహుమతి 5000 కొప్పురాయి గెలుపు పొందిన టీమ్స్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు.మొదటి బహుమతి ప్రదాత పాతర్లగడ్డ రైసింగ్ స్టార్స్ యూత్, రెండవ బహుమతి ప్రదాత బాన్వి & ప్రహర్ష ఫౌండేషన్ ఫౌండర్ రేష్మ, మూడవ బహుమతి ప్రదాత భూక్యా సైదులు నాయక్ –రాధ ఎక్స్ ఎంపీపీ. ఈ కార్యక్రమంలో పాతర్లగడ్డ రైసింగ్ స్టార్స్ యూత్, గ్రామ పెద్దలు,తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి






(మొదటి పేజీ తరువాయి...)

శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట రావు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ క్రమశిక్షణగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాలు వసతులను విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో కూడా అత్యుత్తమ విద్యను బోధిస్తున్నారని వాటిని విద్యార్థులు శ్రద్ధగా నేర్చుకోవాలని అన్నారు. ఇంటర్మీడియట్ అనేది మన భవిష్యత్తుకు వారధి లాగా పని చేస్తుందని ఉన్నత విద్య అభ్యసించటానికి మనం ఏ కోర్సుల్లో చదవాలి అనేది ఇంటర్ తోనే ముడిపడి ఉన్నదని కావున విద్యార్థులందరూ లెక్చరర్స్ బోధించిన పాఠాలను శ్రద్ధగా అర్థం చేసుకొని రాబోయే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తాను కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థినినని అప్పుడు వసతులు సరిగ్గా ఉండేవి కావని పట్టుదలతో చదివి నేడు ప్రజలకు సేవ చేసే డాక్టర్ వృత్తిలో ఉన్నానని అలాగే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి తాము అనుకున్న లక్ష్యాలను సాధించే వరకు పట్టుదలతో విద్యను



అభ్యసించాలని అప్పుడే భవిష్యత్తు కాంతిమయంగా ఉంటుందని వారు ఉన్నత స్థితికి చేరుకుంటారని వారి తల్లిదండ్రులతో పాటు కళాశాలకు ఊరుకి మంచి పేరు తెచ్చిన వారవుతారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వలస ఆదివాసీ విద్యార్థినిని శాలువాతో సత్కరించారు. రానున్న రోజుల్లో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వసతులు మెరుగుపరిచేందుకు మరింతగా కృషి చేస్తానని చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వసతులను సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నత విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణగా చదివి రానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని క్రమశిక్షణతో జీవితంలో మంచి ఉన్నతిని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశిష్ట అతిథులు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధగా క్రమశిక్షణగా చదివి రాబోయే ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చర్ల మండల సీనియర్ పాత్రికేయులు దొడ్డ ప్రభుదాసు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో సరైన వసతులు ఉండేవి కావని కానీ నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యతో పాటు ఎంసెట్ ,ఐఐటి ,నీట్ లాంటి పోటీ పరీక్షలకు బయటకు వెళ్లి చదువుకోవలసిన అవసరం లేదని ప్రభుత్వ కళాశాలలోని శిక్షణ కల్పిస్తున్నారని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వారు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో సత్కరించారు, ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశిష్ట అతిధులను కూడా శాలువాతో సత్కరించారు.అనంతరం జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్యాలతో ఉత్సాహంగా వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్, డిఐఈఓ హెచ్ వెంకటేశ్వరరావు,డి ఈ సి బి సులోచన రాణి, చర్ల పంచాయతీ సర్పంచ్ పి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కె కృష్ణార్జున రావు , దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సి హెచ్ కృష్ణవేణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి తో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ-ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్ ను విఓఏ లు పర్యవేక్షించాలని సూచించారు. ఆకాంక్షిత విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. పేద కుటుంబాల విద్యార్థులు




ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ప్రవేశాలు పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి, మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు, వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి/వృత్తి సమాచారంతో వీఓఏ లు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎస్.జె.కె.అహ్మద్

**పాల్వంచ, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పాల్వంచ పట్టణానికి చెందిన ఎస్.జె.కె. అహ్మద్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్.. అహ్మద్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవా దళ్ జాతీయ అధ్యక్షుడు లాల్ జీ దేశాయ్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సేవాదళ్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని తెలిపారు.సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన అహ్మద్ ను కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించడం పట్ల పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పార్టీ నాయకులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# కార్మిక సమస్యలపై జిఎంతో చర్చించిన ఏఐటీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 18 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ను ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ కలిసి చర్చించారు. వీ కే ఓ సీ ఉపరితల గని లో ఉత్పత్తి ప్రారంభించి స్థానిక కార్మికులతో ఖాళీలను సర్దుబాటు చేయాలని, ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల కొరత ఉన్నందున కార్మికులకు రావలసిన ఇంక్రిమెంట్ లు ,ప్రమోషన్ లు ,పరిపాలన సంబంధిత పనులలో జాప్యం జరుగుతున్నదని కావున వెంటనే వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను నియమించాలని తెలిపారు. అదేవిధంగా కార్మికవాడ గౌతంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ మెయింటెనెన్స్ మరియు స్విమ్మింగ్ కోచ్ కొరకు సిబ్బంది నీ కేటాయించాలని కోరారు.సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిఎం త్వరితగతన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సీపీఐ పార్టీ నూతనంగా ఎన్నికైన 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమశ్రీని జిఎం షాలెం రాజుకు పరిచయం చేసారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందెబోయిన శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, సౌజన్య, సిపిఐ పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జేములయ్య, సిపిఐ నాయకులు పాటి మోహన్, మండల రాజు,కోటి,శివ సుదర్శన్,మన్నెంపల్లి యశ్వంత్ పాల్గొన్నారు.

# ఎస్పీ రోహిత్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి



**బూర్గంపహాడ్,ఫిబ్రవరి18 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలో పారిశ్రామిక వాడలుగా పేరుగాంచిన సారపాక,లక్ష్మీపురం ప్రాంతాలలో పెరుగుతున్న వ్యాపార,వాణిజ్య,రవాణా,అధిక జనాభా దృష్ట్యా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కోరారు. సారపాక, గాంధీనగర్ పరిసర ప్రాంతాలలో ఏటువంటి అవాంఛనీయ, అసాంఘిక ఘటనలు చోటుచేసుకోకుండా సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని, సమాజ బాధ్యతగా స్థానికులుగా తమ వంతు తోడ్పాటు అందిస్తామని తెలియజేశారు.ఈ మేరకు ఎస్పీ రోహిత్ రాజ్ స్పందించి జిల్లా పోలీస్ వ్యవస్థ నుండి ప్రజావసరాలకు అనుగుణంగా పటిష్టమైన చర్యలు చేపడతామని చెప్పినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్ ,ఆదర్శ రైతులు యారం లక్ష్మీరెడ్డి,మేడిపల్లి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠకు విరాళం



**బూర్గంపహాడ్,ఫిబ్రవరి18 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గంగా పార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి (శివాలయం) ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠకు బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న రూ.5116 బుధవారం విరాళం అందించారు.ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆ శివయ్య ప్రజలకు చల్లని ఆశీస్సులు అందించాలని కోరుకున్నారు.ఆలయ కమిటీ చైర్మన్ దుద్దుకూరి మురళి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేగా సైన్యం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం






**పినపాక,ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** పినపాక మండలం పొట్లపల్లి గ్రామంలో రేగా సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రేగా కాం తారావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ఎంతో అవసరమని, యువత క్రీడల ద్వారా శారీరకంగా దృఢంగా, మానసికంగా బలం గా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్తిబాబు, దాట్ల వాసుబాబు,రవి శేఖర్ వర్మ, గుమ్మడి గాంధీ,నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- **టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి18. ప్రజా జ్యోతి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) లో జరిగిన సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. 2024 అక్టోబర్ నుండి 2025 జనవరి వరకు (4 నెలలు) పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని గ్రామీణ విద్యార్థులకు సేవ చేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకపోవడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే.వేతనాలు అందక ఉపాధ్యాయులు కుటుంబ పోషణ కోసం అప్పుల పాలవుతున్నారు.ప్రభుత్వం స్పందించకుంటే సంఘం తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో భాగ్యశ్రీ, సుధ, అనిత, సరోజిని, సంధ్యారాణి, స్వర్ణ, రమాదేవి, నస్రీన్, పద్మజ, కవిత, నాగలక్ష్మి, శైలజ, సైదమ్మ, రజిని, భూలక్ష్మి, సంధ్య, ఉమ, మమత, సరిత, శ్రీలక్ష్మి, కమల, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేయించిన వార్డ్ మెంబర్లు




**టేకులపల్లి,ఫిబ్రవరి18,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం టేకులపల్లి గ్రామ పంచాయతీలో 4 వ వార్డు, 6వ వార్డులలోని మూడు తండ, పీర్ల చావిడి వెనుక బాగంలో పలు డ్రైనేజీలో చెత్త,చెదారం,సీసీ రోడు ప్రక్కన విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ప్రజలకు ఇబ్బంది కలవద్దని ఒక ఉద్దేశంతో స్వచ్ఛ భారత్ లాగా స్వచ్ఛ టేకులపల్లి గా ఉండాలనే ఒక మంచి ఆలోచించు లతో పనులు చేపిస్తున్న వార్డ్ మెంబర్లను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు మూడు గణేష్, జాటోత్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి దీప్తి, పంచాయతీ గుమస్తా బిచ్చు, నాను ప్రసాద్, నదీమ్ పాల్గొన్నారు.

# సంజీవ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**ఇల్లందు, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి:** ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి 95వ జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్డి మహబూబ్ లు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి ఎంతగానో కృషి చేశాడని కొనియాడారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేశాడని తెలిపారు.



# వేబ్రిడ్జి తో సింగరేణికి... భారీ నష్టం..?

- ఎక్స్ ప్లోజివ్స్ దిగుమతిలో కూడా తేడాలు
- సింగరేణి కోట్ల రూపాయల నష్టం
- అధికారులు కోల్డ్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యంతో గుసగుసలు


**ఇల్లందు ఏరియా కె ఓ సి అధికార యంత్రాంగం నిద్రమత్తు వలన సింగరేణికి భారీ నష్టం వాటిల్లింది. వే బ్రిడ్జిలో తలెత్తిన సాంకేతిక లోపం వలన బొగ్గు ఎగుమతితో పాటు సింగరేణిలో దిగుమతి చేసుకోవలసిన ఎక్స్ ప్లోజివ్స్ ( పేలుడు పదార్థాలు) కూడా భారీ మొత్తంలో తేడాలు వచ్చినట్లు తెలుస్తోంది.దీంతో తక్కువ దిగుమతి చేసుకున్న పేలుడు సామగ్రి కూడా ఎక్కువ సామాగ్రికి సింగరేణి నగదు చెల్లించినట్లు తెలుస్తుంది.**

● టేకులపల్లి, ప్రజాజ్యోతి

రోజుకు 20టన్నులు దిగుమతి. కోయగూడెం ఓసిలో బ్లాస్టింగ్ కోసం సింగరేణి రోజుకు 20 టన్నుల పేలుడు పదార్థాలను దిగుమతి చేసుకుంటుంది. పేలుడు పదార్థం టన్ను విలువ మార్కెట్లో రూ.45 వేల వరకు ప్రస్తుతం ఉంది. బయటి ప్రాంతాల నుంచి వచ్చే పేరు పదార్థాలను కోయగూడెంలో తూకం వేయాల్సి ఉంటుంది. కాగా కె ఓ సిలోని వే బ్రిడ్జిలో గత అయిదారు నెలలుగా సాంకేతిక సమస్య తలెత్తి ఎక్కువ తూకం చూపిస్తున్న విషయం తెలిసిందే.దీంతో విషయం పసిగట్టిన ఎక్స్ప్లోజివ్ దిగుమతి దారులు తీసుకురావాల్సిన పేలుడు పదార్థాల కంటే తక్కువ మొత్తంలో తీసుకువచ్చి సింగరేణి వెబ్రిడ్జి కాటా ప్రకారం డబ్బులు తీసుకుంటున్నట్లుగా సమాచారం. గత ఐదు,ఆరు నెలలుగా ఇదే వ్యవహారం కొనసాగుతున్నా, సింగరేణి అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుకున్నాయి.ఈ లెక్కన చూస్తే సింగరేణికి ఐదారు నెలలుగా కోట్లలో నష్టం వాటిలినట్లుగా జరిగిన వ్యవహారాన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. ఈ నష్టానికి బాధ్యులు ఎవరు..? నెలవారీ చాలీచాలని జీతాలతో రోడ్లు ఊడ్చుకునే కార్మికులుపై పెత్తనం చేసే కేఓసి అధికారులు ఐదు ఆరు నెలలుగా కేవైసీ వేబ్రిడ్జ్ లో తలెత్తిన సాంకేతిక లోపాన్ని తెలిసి కూడా సరిదిద్దకపోవడం వలన కోట్లాది రూపాయలు సింగరేణికి నష్టం వాటిలింది. కేఓసి అధికార యంత్రాంగం నిర్లక్ష్యం సింగరేణికీ భారీ నష్టాన్ని తెచ్చిపెట్టిది అని ఎలాంటి సందేహం లేదు. సింగరేణి సిఎండి దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనంతటికీ కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారి వివరణ కోరాగా కే ఓ సి బ్లాస్టింగ్ ఇంచార్జ్ కమల్ దీప్ తో మాట్లాడగా నెల క్రితం అరటన్ను తేడా రావడంతో మాన్యువల్ గా కాటా పెట్టించడం జరిగిందన్నారు. 17వ తేదీ పత్రికలో ప్రచురించినటువంటి వే బ్రిడ్జి అవకతవకలు విషయంపై స్థానిక కోల్డ్ ట్రాన్స్పోర్టర్లు పిఓ ఆఫీస్ కి పిలిపించి,వే బ్రిడ్జి అవకతవకలు విషయాన్ని బయటకి పోకుండా నోరులు నొక్కుతున్నటువంటి సింగరేణి అధికారులు, ఇలా ఎంతమంది నోరులోకుతారని కార్మిక వర్గాలు ప్రశ్నిస్తున్నారు.

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్

- వే బ్రిడ్జి తూకంలో అవకతవకలు కథనంపై స్పందన
- వే బ్రిడ్జి కొంత మేర తేడా రావడం సహజమా..?






**టేకులపపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కెఓసి ఈనెల 17వ మంగళవారం వే బ్రిడ్జి తూకంలో అవకతవకలు జరిగాయని కథనం ప్రచురించడం జరిగింది. ఈ కథనంపై ఇల్లందు జిఎం వి. కృష్ణయ్య స్పందించి బుధవారం వే బ్రిడ్జి పై కాటా రాళ్లను ఉంచి వేబ్రిడ్జి ని చేశారు. జిఎం మాట్లాడుతూ అప్పుడప్పుడు వే బ్రిడ్జి లో ఇలాంటి కొంతమేర తేడాలు రావడం సహజమంటున్న సింగరేణి ఉన్నత స్థాయి అధికారి జిఎం మాట్లాడడం సమంజం కాదని కార్మిక వర్గాలు ఆరోపిస్తున్నారు. ఒక సింగరేణి కుటుంబాన్ని నడిపిస్తున్న జనరల్ మేనేజర్ ఈ విధంగా మాట్లాడడం సమంజము కాదు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఐదారు నెలల నుంచి జరుగుతున్న ఈ తంతును అధికారులు తెలియకుండా జరుగుతుందా..? అని కార్మిక వర్గాలు ప్రశ్నిస్తున్నారు. ఒకటి రెండు రోజులు తేడా జరిగింది అంటే సింగరేణి సంస్థకు ఎటువంటి నష్టం జరగదు.కానీ ఎగుమతుల్లోనే కాకుండా, దిగుమతిలో కూడా నష్టం జరిగింది. ఇట్టి నష్టానికి బాధ్యులు ఎవరు..? అని పలువురు కార్మిక వర్గాలు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి అధికారులు నిర్లక్ష్యం, వారి తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు అని చెప్పడానికి ఇంతకన్నా వేరే మాట అవసరం లేదని కార్మిక వర్గాలు ఆరోపించారు. సింగరేణి అధికారుల నిర్లక్ష్యం, బతుకు దేవుడా అంటూ రోడ్లపై బతుకుతున్న బాడీ లారీ ఓనర్లు, టిప్పర్ లారీ ఓనర్లకు నష్టాల నడుతూ బప్పం గడుపుతున్నారని కార్మిక వర్గాలు ఆరోపించారు. ఈ తప్పిదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మిక వర్గాలు కోరుకుంటున్నారు. అలాగే మహారాష్ట్ర బార్డర్లో గాని, వేరే ఇతర ఆర్టీవో అధికారుల ద్వారా ఫైన్ లు పడ్డ లారీ వాళ్లకి చేతన అందియాలని కార్మిక వర్గాలవారు డిమాండ్ చేస్తున్నారు.

# బీటీపీఎస్ లో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

- బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్.
- సీఐటియు ఆధ్వర్యంలో 6 గంటల నిరసన

**మణుగూరు,ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (CITU) ఆధ్వర్యంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (BTPS) కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం ప్రధాన గేటు ముందు ఆరు గంటలపాటు ధర్నా నిర్వహించారు. రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఆరోపిస్తూ వెంటనే బకాయిలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు సాగిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి మాట్లాడుతూ, బీటీపీఎస్ లో కార్మిక చట్టాల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోందని, కనీస వేతనాలు అమలు కావడం లేదని విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.11, జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా తక్కువ వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలనే నిబంధనను కూడా యాజమాన్యం పాటించడం లేదని, కాంట్రాక్టర్లకు మద్దతుగా వ్యవహరిస్తూ కార్మికులను నష్టపరుస్తోందని ఆరోపించారు. కార్మికుల జీతాల నుంచి ఈఎస్ఐ కోతలు వేస్తున్నప్పటికీ సంబంధిత ఖాతాల్లో జమ కావడం లేదని, పీఎఫ్ అమలు కూడా చాలా మందికి లేకపోవడం తీవ్రమైన ఉల్లంఘన అని పేర్కొన్నారు. భద్రతా పరికరాలు ఇవ్వకపోవడం, ఇచ్చిన వాటి నాణ్యత కూడా దారుణంగా ఉండడం వల్ల కార్మికుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. బ్యాంకుల ద్వారా జీతాల చెల్లింపును తప్పనిసరి చేయాలని, వేతనాల గురించి ప్రశ్నించిన కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న బీటీపీఎస్ సీఈ బిచ్చన్న చర్చలకు ఆహ్వానించారు.సీఈ ఛాంబర్ లో జరిగిన చర్చల్లో ఏడు డిమాండ్లపై అధికారులతో సమావేశం జరిగింది. పెండింగ్ వేతనాలన్నీ కాంట్రాక్టర్లతో మాట్లాడి సోమవారం లోపు చెల్లిస్తామని సీఈ హామీ ఇచ్చారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ పేరుతో కార్మికుల నుంచి ఎంత మొత్తాలు కోత పెట్టారు, యాజమాన్యం వాటా ఎంత చెల్లించింది, మొత్తంగా ఎంత జమ అయింది అనే వివరాలను ప్రతి కాంట్రాక్టర్ లిఖితపూర్వకంగా కార్మికులకు ఇవ్వాలని ఆదేశిస్తామని తెలిపారు. వేతనాలు బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించే విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, అక్రమ తొలగింపులు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ హామీల నేపథ్యంలో కార్మికులు, సీఐటియు నాయకులు చర్చించి ధర్నాను తాత్కాలికంగా విరమించారు. ఇచ్చిన హామీలు అమలు కాకపోతే మళ్లీ ఆందోళన చేపడతామని సీఐటియు హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీను, మండల నాయకులు, సత్తరపల్లి సాంబశివరావు, కోడిశాల రాములు తదితరులు పాలిగోన్నారు



